'నా పేరు మీదే రికార్డ్స్ ఉంటాయ్'..

మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన గౌరవం


మిగతాది 8లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..




సంపుటి : 23 సంచిక : 91 | శనివారం మార్చి 15 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల -5

# సీఎం రేవంత్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి14:
సీఎం రేవంత్‌రెడ్డిపై పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలుచేసిన రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని శంభీపూర్‌రాజు, వివేకానంద, మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పట్ల కనీస గౌరవ మర్యాదలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



## SLBC టన్నెల్‌లోకి అటామనస్ హైడ్రాలిక్ పవర్ రోబో

కబురు న్యూస్ నాగర్ కర్నూల్ మార్చి14:
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మనుషులకు బదులుగా రోబోలతో మట్టి తవ్వకాలు చేపట్టారు. టన్నెల్ లోపల సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగిస్తున్నారు. 30 %హ్% సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్‌ను వినియోగిస్తున్నారు. దీంతో మట్టిని త్వరగా తొలగించేందుకు, టన్నెల్ లోపల పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టారు. వాక్యూమ్ ట్యాంక్ ద్వారా వచ్చిన మట్టిని గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలించే అవకాశం ఉంది.

## మా బంగారం తుప్ప పడుతోంది

## మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్


- తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు



కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి14:
ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పుపట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.

## కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్షపదవి

- బిసి నేతలల్లో ఒకరిని ఎంపి క చేసేందుకు కసరత్తు
- జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?



2లో..

కబురు న్యూస్,న్యూఢిల్లీ, మార్చి14:
తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది.



మిగతాది 2లో

## తెలంగాణలో గ్రూప్ 3 ఫలితాల విడుదల..

గ్రూప్ 3 పరీక్ష ఫలితాలు విడుదల చేసింది టీజీపీఎస్సీ. నవంబర్ 17, 18న నిర్వహించిన ఈ పరీక్షలకు సంబంధించి ఫలితాలు శుక్రవారం ( మార్చి 14 ) విడుదల చేసింది టీజీపీఎస్సీ. 1365 పోస్టులకు గాను జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేశారు టీజీపీఎస్సీ అధికారులు. ఈ పరీక్షలకు 5.36 లక్షల మంది దరఖాస్తు చేయగా... 50.24 శాతం మంది హాజరయ్యారు.



## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

- కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం
- వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ

2లో

కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి14:
పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు.

## చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్



మిగతాది 2లో

- స్పీకర్‌నే నిందించి...నిరసనలు చేయడమా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి14:
చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



2లో

## ఫాం హౌస్‌లో కోడిపందేల కేసు..

## విచారణకు హాజరైన భారాస ఎమ్మెల్సీ

కబురు న్యూస్,మొయినాబాద్ మార్చి14:
ఫాంహౌస్‌లో కోడిపందేల కేసులో పోలీసుల విచారణకు భారాస ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీసులు ఆయన్ను వివిధ అంశాలపై విచారించారు.ఫిబ్రవరి 11న తోల్కట్ట గ్రామ పరిధిలోని శ్రీనివాస్‌రెడ్డి ఫాంహౌస్‌పై ఎస్వోటీ, మొయినాబాద్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

## రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు

కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి14:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు.



మిగతాది 2లో

## 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

కబురు న్యూస్,హైదరాబాద్,మార్చి14:
గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు.



మిగతాది 2లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY


# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

## సంపాదకీయం

# ఖాకీ రాజ్యం కళ్లు తెరవదా!



వ్యక్తి హక్కును తృణీకరించి అరాచకం రాజ్యమేలేచోట వ్యక్తికిగానీ, సమాజానికిగానీ రక్షణ ఉండ దంటాడు ఆఫ్రో-అమెరికన్ రచయిత ఫ్రెడరిక్ డగ్లస్. జనాన్ని అన్ని విధాలా ఏమార్చి తొమ్మిది నెలల క్రితం అందలం ఎక్కిన కూటమి సర్కారు వల్ల ఆంధ్రప్రదేశ్లో అక్షరాలా ఆ పరిస్థితే కొన సాగుతోంది. ఎన్నికల్లో అడ్డూ ఆపూ లేకుండా ఇచ్చిన హామీలేమయ్యాయని అడిగితే... వరస వైఫ ల్యాలను ఎండగడితే... తప్పుడు ప్రచారాలను నిలదీస్తే... జైళ్ల నోళ్లు తెరుచుకుంటున్నాయి.ప్రాథ మిక హక్కయిన భావప్రకటనా స్వేచ్ఛ బందీ అవుతోంది. అడుగడుగునా పౌరుల హక్కులను హరి స్తున్న పోలీసుల తీరును సహించబోమని రాష్ట్ర హైకోర్టు ఇప్పటికి మూడు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసింది. అయినా ఈ తోలు మందం ప్రభుత్వానికి వివేకం కలిగినట్టు లేదు. అందుకే మంగళ వారం జస్టిస్ రావు రఘునందన్ రావు, జస్టిస్ మన్మథరావులతో కూడిన ధర్మాసనం మరో రెండు కేసుల్లో పోలీసులకు అక్షింతలు వేయాల్సివచ్చింది. పోలీసులైనాసరే చట్టానికి లోబడే వ్యవహరించాలని చీవాట్లుపెట్టింది. ఊహల ఆధారంగా కేసులు పెట్టడం, బెయిల్ రాకుండా తప్పుడు సెక్షన్లు బనాయించటం సహించబోమంది. చిన్న తప్పులే కదా అని వదిలేస్తే రేపు కోర్టుల్లోకొచ్చి కూడా అరెస్టు చేస్తారంది. ఈ వ్యాఖ్యలు చాలు... ఏపీలో పాలన ఎంత నిరంకుశంగా ఉందో చెప్పడానికి! మనసంటే తెలియని, మనుషులంటే లక్ష్యంలేని కూటమి నాయకులకూ, కార్యకర్తలకూ మూడు నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు మనోభావాలు దెబ్బతింటున్నాయి! అంటురోగం ప్రబలినట్టు, ఊరంతా ఒకేసారి పూన కాలు వ్యాపించినట్టు వీరంతా ఉన్నట్టుండి ఫిర్యాదులు చేస్తున్నారు. ఏమైంది వీళ్లకు? ఇదే తీరు కొనసాగిస్తే చట్టాన్ని సవరించి ఇలాంటి కేసుల్లో మొదటగా ఫిర్యాదీదారులను సైకియా ట్రిస్టుల దగ్గరకు పంపాలని... ఎన్నాళ్లుగా మనోభావాలు దెబ్బతిని వున్నాయో, పర్యవసానంగా వారిలో కనబడిన వైపరీత్యాలేమిటో కుటుంబసభ్యుల నుంచి తెలుసుకోవాలనీ నిబంధనలు చేర్చాలన్న డిమాండ్ బయల్దేరినా ఆశ్చర్యం లేదు. ఆ పనిచేస్తే ఇలాంటివారి రోగం కుదురుతుంది.అధికారంలో ఉన్నవారి మెప్పు పొందేందుకు ఫిర్యాదు అందిందే తడవుగా వెనకా ముందూ చూడకుండా పోలీసులు అరెస్టులకు దిగుతున్నారు. గొలుసు కేసులతో వందలాది కిలోమీటర్ల దూరంలోవుండే పోలీస్ స్టేషన్లకు మార్చి మార్చి తిప్పుతున్నారు. ఎవరిపై ఎన్ని కేసులు పెడుతున్నారో గమనిస్తే ఎవ రంటే పాలకులు వణుకుతున్నారో అర్థమవుతుంది.ప్రముఖ సినీ రచయిత పోసాని కృష్ణమురళి సంగతే తీసుకుంటే, 67 ఏళ్ల ఆ పెద్దమనిషిపై లెక్కకు మిక్కిలి కేసులు పెట్టారు. ఒకటి రెండు కేసుల్లో బెయిల్ వచ్చిన వెంటనే మరో కేసు తగిలించి అరెస్టు చేస్తున్నారు. గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని పలు అనారోగ్య సమస్యలతో ఉన్న పోసానిని కేసుల పేరుతో వందల మైళ్లు తిప్పుతున్నారు.సోషల్ మీడియా కార్యకర్త అవుతు శ్రీధర్ రెడ్డిపై పెట్టిన కేసు గమనిస్తే పోలీసుల అత్యుత్సాహం అర్థమవుతుంది. ఒక కేసులో మేజిస్ట్రేట్ ఆయన రిమాండ్ను తిరస్కరించి విడుదల చేయాలని ఆదేశించిన వెంటనే పోలీసులు అతి తెలివి ప్రదర్శించి తిరిగి అవే ఆరోపణలతో ఆయనను మరో సారి అరెస్టు చే శారు. ఈసారి న్యాయస్థానం ఆయన్ను రిమాండ్కు తరలించింది. ఈ విషయంలో పోలీసుల పనితీరును హైకోర్టు ధర్మాసనం నిశితంగా విమర్శించింది. ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఇష్టానుసారం అరెస్టు చేయటం, చట్టనిబంధనలను తుంగలో తొక్కడం చెల్లదని పేర్కొంది. ఈ విషయంలో యాంత్రికంగా వ్యవహరించినందుకు మేజిస్ట్రేట్ను తప్పుబట్టింది. తాచెడ్డ కోతి వనమంతా చెరచినట్టు పోలీసుల తీరు వల్ల కిందిస్థాయి న్యాయస్థానాలకు సైతం మందలింపులు తప్పటం లేదు. నిర్బంధంలోకి తీసుకున్న వ్యక్తికి ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పరు. ఆయన బంధువులకు సమాచారం ఇవ్వరు. అసలు ఆయనపై వున్న కేసులేమిటో చెప్పరు. ఇవి పాటించలేదని తెలిశాక కూడా యాంత్రికంగా రిమాండ్కు పంపుతున్న వైనాన్ని ధర్మాసనం ప్రత్యేకించి ప్రస్తావించింది. ఈ ధోరణి సరికాదని మందలించింది. మాదిగ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ అరెస్టు విషయంలో కూడా న్యాయమూర్తులు ఈ విధంగానే స్పందించారు.వ్యంగ్యంగా, ప్రతీకాత్మకంగా రూపొందించిన ఒక చిన్న రూపకం పోలీసులకు అభ్యంతర కరంగా తోచింది. అంతే... నిరుడు డిసెంబర్లో అర్ధరాత్రి దాటాక రెండున్నర గంటలకు కర్నూలు పోలీసులు తలు పులు బద్దలుకొట్టి ప్రేమ్కుమార్ భార్యాపిల్లలను వేరే గదిలో బంధించి ఆయన్ను ఈడ్చుకెళ్లారు.హాస్యాస్పదమైన విషయమేమంటే వినయ్కుమార్ దగ్గర దొరికిన రూ. 300 అక్రమ వసూళ్లట! పైగా సంఘటిత నేరాలకు పాల్పడ్డారంటూ ఆరోపించి బీఎన్ఎస్లోని సెక్షన్ 111 బనాయించారు. ఈ రెండు కేసుల విషయంలో మాత్రమే కాదు... ఇంతకు మునుపు మరో మూడు కేసుల్లో కూడా పోలీసుల తీరును హైకోర్టు తప్పుబట్టింది. డీజీపీని రప్పించాల్సివస్తుందని హెచ్చరించింది. అయినా పోలీసుల తీరు మారడం లేదు.ఈ తెలివితక్కువ చర్యల్ని ఘనకార్యాలుగా భావిస్తూ పాలకులు సిగ్గువిడిచి ఊరేగుతున్నారు. తమకు ఎదురులేదని విర్రవీగుతున్నారు. అలవిమాలిన హామీలిచ్చి, ఈవీఎంలను నమ్ముకుని, డబ్బు సంచులు గుమ్మరించి అందలం ఎక్కిన కూటమి ఇకముందూ ఇదే దోవలో అధికారాన్ని శాశ్వతం చేసుకోవచ్చని కలలు కంటోంది.తప్పు మీద తప్పు చేస్తూ పోతోంది. ఈ క్రమంలో పోలీసులను ఉపయోగించుకుని సంఘటిత నేరాలకు పాల్పడుతోంది. ఎల్లకాలమూ ఈ వ్యవహారం సాగదు. జనం నిజం గ్రహించారు. కీలెరిగి వాత పెట్టే రోజు ఎంతో దూరంలో లేదు.

# తెలంగాణలో గ్రూప్ 3 ఫలితాల విడుదల..

మొదటిపేజీ తరువాయి

2022 డిసెంబర్ 30న గ్రూప్ 3 పరీక్షలకు నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులు గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో పరీక్షలు నిర్వహించారు. 107 శాఖల పరిధిలో అకౌంటెంట్, జూనియర్ అకౌంటెంట్, సీనియర్ అకౌంటెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సీనియర్ ఆడిటర్ పోస్టులకు రాత పరీక్ష నిర్వహించారు. టీజీపీఎస్సీ అధికారిక వెబ్సైటులో ( www.tspsc.gov.in) రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చు.

గ్రూప్ 3 పరీక్షల్లో ఉతీర్ణులైన అభ్యర్థులకు ఎలాంటి ఇంటర్వ్యూ ఉండదు.. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల చేసిన అధికారులు ఈ జాబితా ఆధారంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి మెరిట్ లిస్ట్ అనౌన్స్ చేస్తారు. ఈ లిస్ట్ లో పేరు వచ్చినవారికి నియామక పత్రాలు అందజేస్తారు.

# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

# ఫాం హౌస్‌లో కోడిపందేల కేసు.. విచారణకు హాజరైన భారాస ఎమ్మెల్సీ

మొదటిపేజీ తరువాయి

ఈ దాడుల్లో కోడి పందేలు ఆడుతున్న వారితో పాటు 64 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే ఓసారి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఫాంహౌస్‌ను లీజుకు ఇచ్చానని విచారణలో ఆయన తెలిపారు. లీజుకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులకు అందజేశారు. లీజుకు డాక్యుమెంట్లపై అనుమానాలు రావడంతో తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారు. ఫాంహౌస్‌పై దాడి చేసిన సమయంలో 46 కోడి కత్తులు, బెట్టింగ్ కాయిన్స్, 64 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్షపదవి

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

# బిఆర్ఎస్‌కు అధికార మత్తు వీడలేదు

## - అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు
## - మండిపడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే వివేక్

**పెద్దపల్లి,మార్చి14**

ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పటి కీ కూడా ఆపార్టీ లీడర్లకు ఇంకా అహంకారం తగ్గలేదని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వా మి అన్నారు. వారి తీరు చూస్తుంటే ఇంకా అధి కారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉండి ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతున్నారని విమర్శించారు. స్పీకర్ పదవిలో ఉన్నవారిని గౌరవించడం మన అందరి బాధ్యతని గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం గోపాల్ రావు పేట్ లోని శ్రీ మల్లికార్జున స్వామి, దొంగతుర్తిలో వెంకటేశ్వర స్వామి వార్లను ధర్మపురి ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వివేక్ మాట్లాడుతూ 'స్పీకర్ పదవిలో ఉన్న వారిని అగౌర వపరిస్తే సస్పెండ్ చేసుడు న్యాయమే. రాష్ట్రరా జకీయాలను నాశనం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే ప్రజలు ఓడించారు. నిన్నఅసెంబ్లీలో దళితుడైన స్పీకర్ పై మాట్లాడిన తీరు దళితలపై మీ వ్యతిరేకత కనిపించింది. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఉంది' అని తెలిపారు. 'గోపాల్ రావు పేట గ్రామంతోమా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది. మీరు చూపే ప్రేమ మరువలేనిది. నేను ఎంపీగా ఉన్న రోజుల్లో ఇక్కడ బ్రిడ్జి మంజూరు చేయించా. గ్రామస్తుల కోరిక మేరకు విశాఖ ట్రస్ట్ నుంచి పాఠశాలల విద్యార్థులకు బెంచీలు అందించాం' అని వివేక్ తెలిపారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన పెద్దపల్లి పట్టణానికి చెందిన భూషణ్వేనా రమేష్ గౌడ్ కూతురు, అల్లుడిని ఆశీర్వదించారు. అలాగే పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువక రాజయ్య ఏర్పాటు చేసిన లంచ్ కు హాజరయ్యారు.

# గల్ఫ్ ఏజెంట్ అనుమానాస్పద మృతి

**-పోలీస్ దెబ్బలకే మృతి చెందాడని బంధువుల ఆరోపణ...**
**-అనారోగ్యంతోనే సంపత్ మృతి సిపి సాయి చైతన్య వెల్లడి...**







**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్, మా ర్చి 14 :**
నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పెద్దపల్లి కి చెందిన గల్ఫ్ ఏజెంట్ సంపత్ మృతి అనుమానాస్పదంగా ఉండడంతో, పోలీసులు కొట్టిన దెబ్బలకే సంపత్ అనే యువకుడు మృతి చెందాడని బంధువులు ఆస్పత్రి లో ఆందోళనకు దిగారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన సంపత్ అనే యువకుడు గల్ఫ్ దేశాలలో ఉద్యోగులు ఇప్పిస్తానని మోసం చేసిన ఫిర్యాదు పై పోలీసులు ఈనెల 12వ తేదీన అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారణ నిమిత్తం విచక్షణ రహితంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని బంధువుల ఆరోపించారు.. వెంటనే అతనిని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. యువకుడు జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న యువకుని బంధువులు ఆస్పత్రిలో ఆందోళనకు దిగారు. పోలీస్ దెబ్బలకే సంపత్ చనిపోయాడని ఆరోపిస్తూ ఆస్పత్రిలో నిరసన చేపట్టారు. బంధువుల ఆందోళనతో ఆస్పత్రిలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నిజామాబాద్ డిసిపి బస్వా రెడ్డి, ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు. సంపత్ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని బంధువులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఆందోళన కారులను సముదాయించేందుకు పోలీసులు చేసిన ప్రయత్నం విఫలమయ్యాయి.

**.... అనారోగ్యంతోనే సంపత్ మృతి : సీపీసాయి చైతన్య**

పోలీసు కస్టడీలో ఉన్న సంపత్? అనారోగ్యంతోనే మృతి చెందినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. ఈ మేరకు శు క్రవారం ఆయన అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.
పెద్దపల్లి జిల్లాకు చెందిన 32 సంవత్సరాల సంపత్? పోలీస్? కస్టడీలో మృతి చెందినట్లు వస్తున్న ఆరోపణలు నిజం కావని పోలీసులు కొట్టడంతోనే చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టడంతో ఈ విషయమై సీపీ క్లారిటీ ఇచ్చారు. సంపత్? జగిత్యాలలో మ్యాన్?పవర్? కన్సల్టెన్సీ నిర్వహించేవాడని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతను థాయ్‌లాండ్, మయన్మార్, లావోస్‌లకు పంపించి అక్కడ బానిసలుగా మార్చేవాడని చెప్పారు. మోసపోయిన బాధితుల ఫిర్యాదు మేరకు నిజామాబాద్?లో కేసు నమోదు అయిందని వివరించారు. దీంతో నిందితుడిని అరెస్ట్? చేయగా.. కోర్టు రిమాండ్ విధించిందన్నారు. తదుపరి విచారణ నిమిత్తం తమ కస్టడీలోకి తీసుకున్నట్లు తెలిపారు.సంపత్?ను ఈ నెల 12న పోలీస్? కస్టడీకి తీసుకున్నట్లు సీపీ వివరించారు. నిందితుడు తాను నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. గురువారం విచారణ నిమిత్తం జగిత్యాలలోని కన్సల్టెన్సీకి తీసుకెళ్లి మధ్యవర్తుల సమక్షంలో నిందితుడి ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా చేపట్టామని తెలిపారు.

# పోలీసులు ఆంక్షలు విధించిన ఆగని పిడిగుద్దులాట...

**- కుల సంఘాల పెద్దలకు పోలీసుల నోటీసులు..**
**- ఆడకపోతే ఊరికి అరిష్టం..**
**- వందేండ్లకు పైగా ఆనవాయితీగా జరుపుకుంటున్నాం...**



**కబురు న్యూస్,బోధన్ మార్చి 14..**
బోధన్ డివిజన్ సాలూర మండలంలోని హున్సా గ్రామంలో వందేళ్లుగా కొనసాగుతున్న పిడిగుద్దులాట ఆనవాయితీ ప్రకారం ఈ ఏడు పోలీసుల ఆంక్షల నడుమ రసవత్తరంగా కొనసాగింది. ప్రతి ఏడాది 10 నిమిషాల పాటు కొనసాగే ఆట ఈ ఏడాది 5నిముషాలు ఆడారు. హున్సా గ్రామంలో గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో కామాదహనం కార్యక్రమం నిర్వహించి శు క్రవారం పిల్లలు, పెద్దలు, మహిళలు రంగులు చల్లుకుంటూ హెూళీ సంబరాలు ఘనంగా జరుపుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కుస్తీ పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రధానంచేశారు. అనంతరం సాయంత్రం గ్రామ నడి ఊర్లో ఉన్న హనుమాన్ మందిరం వద్ద పిడిగుద్దులాట ఆడేందుకు ఏర్పాటు చేసిన స్థలం వద్దకు గ్రామస్తులు, పక్క గ్రామ ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆనవాయితీగా అక్కడ పాతి పెట్టిన మూడు కర్రలకు కట్టిన తాడును గ్రామ ప్రజలు ఒక చేతితో పట్టుకుని, మరో చేతితో చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరి నొకరు 5 నిమిషాలు పిడిగుద్దుల వర్షం కురిపించారు. ఇన్ని సంవత్సరాలుగా పిడి గుద్దులాట కొనసాగిస్తున్న ఎవరికి పెద్ద గాయాలు కావని గ్రామ పెద్దలు తెలిపారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనవాయితీ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పిడిగుద్దులాట వల్ల పిల్ల,పాపలతో, పాడి పంటలతో సంతోషంగా ఉంటామని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. పిడిగుద్దులాట కార్యక్రమాన్ని చూడటానికి చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండే కాకుండా పక్కన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రల నుండి వేల సంఖ్యలో ప్రజలు తరలివచి వీక్షించారు. పిడి గుద్దులాటకు ముందుగా గ్రామ పెద్దలు భాజా భజంత్రీలతో పిడిగుద్దులాట స్థలానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# గ్రామ గ్రామాన ఘనంగా హెూలీ సంబరాలు..





**- మట్టితో హెూలీ సంబరాలు చేసుకున్న చిన్నారులు**

**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 14**
బాన్సువాడ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో హెూలీ వేడుకలు ఉదయం నుండి చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో చిన్నారులు రసాయనాలు కలిపిన రంగులు కాకుండా మట్టితో, నీళ్లతో నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ సంతోషంగా హెూలీ వేడుకలను జరుపుకున్నారు. బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భోయిని శంకర్, కార్యకర్తలతో గ్రామస్తులతో సంతోషంగా జరుపుకున్నారు.

# ఇబ్రహీంపేట్ లో ఇఫ్తార్ విందుకు హాజరైన పార్టీ ఇంచార్జ్ ఏనుగు





**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 14**
బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమానికి పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఎంతో దీక్షతో ఉపవాసాలు ఉంటారని వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రావు,పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్, ప్రతాప్ సింగ్ , డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి,నాయకులు మాలెపు వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి సాయిలు యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ, మాజీ సర్పంచ్ బోనాల సుభాష్,నాయకులు కిషోర్ యాదవ్, బాడీ శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి అంబర్ సింగ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ,ఖాదర్, శంభు లింగం, శ్రీనివాస్ గౌడ్ , దేవేందర్ రెడ్డి, నందు,మైనార్టీ నాయకులు రఫిక్, అఖిల్,మజీద్ సదర్ మమ్మద్ ,కార్యకర్తలు మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు

# తల్లిని హతమార్చిన కూతురు అల్లుడు



**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,మార్చి 14 :**
తమ ఇంటి విషయాలలో జోక్యం చేసుకుంటు తమకు ఇబ్బందిగా మారిందని, అన్నింటికీ అడ్డుగా వస్తుందని భావించినా కూతురు భర్తతో కలిసి హతమార్చినట్లు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాసు తెలిపారు. శుక్రవారం నార్త్ రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 300 క్వార్టర్స్ నాగారంకు చెందిన మృతురాలు విజయలక్ష్మి గత నాలుగు సంవత్సరాలుగా కూతురు సౌందర్య ఇంట్లో నివసిస్తుంది. తల్లి తమ ఇంటి విషయాలలో అన్నింటికీ అడ్డుగా వస్తుందని భావించినా కూతురు , అల్లుడు ఎలాగైనా ఆమె అడ్డు తొలగించుకోవాలని భావించి ఈ నెల 12న రాత్రి సమయంలో ఆమె ముఖంపై దిండుతో నొక్కి గొంతును చేతులతో పిసికి హత్యకు పాల్పడినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పదంగా కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు. పోలీసులు సౌందర్య, రమేష్ లను విచారించగా హత్యకు పాల్పడినట్లు తేలడంతో ఈ నెల 14న వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందితులను చకచక్యంగా పట్టుకున్న నార్త్ రూరల్ సీఐ బి.శ్రీనివాసుకి, టౌన్-5 ఎస్ఐ ఎం.గంగాధర్ లకు నిజామాబాద్ ఏసిపి అబినందనలు తెలిపారు.

# జాతీయ పసుపు బోర్డు కార్యదర్శికి సన్మానం

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,మార్చి 14 :**




జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి ఐఏఎస్ అధికారిణి భవానిశ్రీ శు క్రవారం నిజామాబాద్ కు మొట్టమొదటి సారిగా అధికారిక పర్యటన కు వచ్చిన సందర్భంగా తెలంగాణా ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించింది. నిజామాబాద్ పసుపు రైతుల చిరకాల కోరిక రైతుల ఆకాంక్షకు అనుగుణంగా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమని,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని,పసుపునకు కనీస మద్దతు ధర కల్పించేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సెక్రటరీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావు,ఈవియల్ నారాయణ,ఎస్.ప్రసాదరావు,లక్ష్మీనారాయణ లావు వీరయ్య,డి చక్రపాణి హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ (హైదరాబాద్) తదితరులు ఉన్నారు.

# తపస్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు



**కబురు న్యూస్ బాన్సువాడ మార్చి 14**
బాన్సువాడ పట్టణంలో తపస్ శాఖ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరాలకు తెలియజేయాలని, రసాయనాలు కలిగిన రంగులను కాకుండా ప్రకృతి సహజసిద్ధమైన రంగులను వాడు ఎందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రవీంద్ర ఆర్య, రమేష్ కుమార్, తపస్ మండల అధ్యక్షులు నరసింహ చారి ,శ్రీకాంత్ రెడ్డి, నరసయ్య ,కిష్టయ్య వేద ప్రకాష్ సంజీవరెడ్డి , తారాచంద్ తదితరులు పాల్గొన్నారు

కబురు
KABURU TELUGU DAILY
శనివారం మార్చి 15 2025

# ఖని లో జనసేన పార్టీ 12వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు:

**- జనసేన పార్టీ జెండా ఆవిష్కరించిన మంథని శ్రావణ్:**
**- దేశ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తిగా జనసేన పార్టీ, అధినేత పవన్ కళ్యాణ్:**

కబురు న్యూస్,రామగుండం:మార్చి 14:
రామగుండం నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకులు మోతె రవికాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి మంథని శ్రావణ్ జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కార్యకర్తలకు ,నాయకులకు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మంథని శ్రావణ్ మాట్లాడుతూ.... తెలంగాణ గడ్డపైన పార్టీ స్థాపించి దేశ రాజకీయాలు ప్రభావితం చేసే స్థాయికి జనసేన పార్టీ ఎదిగిందనీ , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుత రాజకీయ ఆలోచనలకు భిన్నంగా సామాన్యుడు సైతం రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలరని, రబ్బరు చెప్పులు వేసుకున్న యువతని రాజకీయాలకు తీసుకొచ్చి యువతకు రాజకీయాల్లో ఆసక్తి పెంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని , తెలంగాణ లో సైతం రానున్న రోజుల్లో జనసేన పార్టీ కచ్చితంగా ఆ బలమైన రాజకీయ శక్తి ఎదుగుతుందని మంథని శ్రావణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం మండల ఉపాధ్యక్షుడు మోతే రవికాంత్, ఉపాధ్యక్షుడు చెట్టి రాజశేఖర్ , నాయకులు షంషీర్ , జూల నవీన్ , మనోజ్ , రామచందర్, నరేష్ , మనోజ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితం రంగుల మయం కావాలి.

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు.**

కబురు న్యూస్, జమ్మికుంట మార్చి 14
హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈరోజు జమ్మికుంట పట్టణంలో బిజెపి శ్రేణులు ఒకరికొకరు రంగులు చల్లుకొని ఘనంగా హెూలీ ఉత్సవాలు జరుపుకున్నారు. ఉదయాన్నే బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున గాంధీ చౌరస్తా చేరుకొని పట్టణ పుర ప్రముఖులతో కలిసి హెూలి సంబరాల్లో మునిగి తేలారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వెళ్లి జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ పోలీస్ సిబ్బందికి రంగులు చల్లి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ఒక రంగుల హరివిల్లు అని, కాలానికి అనుగుణంగా మనలో ఆనందాలు నింపే పండుగలతో గొప్పగా శోభిస్తుందని అన్నారు. వసంత రుతువు ప్రారంభంలో వచ్చే హెూలీ అయితే ప్రత్యేకమైనదని, వయోభేదాలు



మరిచి అందరూ వసంతాలాడి మైమరిచే రంగుల పండుగ హెూలీ. పండగ అని, హెూలీ వెనుక సంప్రదాయ విశేషాలెన్నో ఉన్నాయని,వసంతాగమనంతో ప్రకృతి నవవధువులా ముస్తాబవుతుందని, ఆకుపచ్చని పొదరిళ్లు పూలపూతలతో పులకరిస్తాయని, ఆమని రాకతో ఆనందం తొంగిచూస్తుందని, అంతటా చైతన్యం వెల్లివిరుస్తుందని, వసంత పంచమికి ప్రకృతి అంతా వసంతం లక్షణాలు అంకురిస్తే, హెూలీ పర్వదినంనాటికి వాసంత సౌకుమార్యం పరిపూర్ణంగా ప్రకటితమవుతుందని బిజెపి నాయకులు తెలిపారు. ఫాల్గుణోత్సవం, కల్యాణ పూర్ణిమ వసంత పున్నమి, హుతాశని పౌర్ణమి, కాముని పున్నమి, మదనోత్సవం,



డోలా పూర్ణిమ, అనంగ పూర్ణిమ ఇలా ఎన్నో పేర్లతో ఫాల్గుణ పూర్ణిమ నాడు హెూలీ పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారని బిజెపి నాయకులు గుర్తు చేశారు. హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగును నింపి,అందరూ ఆయురారోగ్యాలతో, అష్ట, ఐశ్వర్యాలతో ఉండాలని, రైతులు పాడి,పంటలతో వెదజిల్లాలని భగవంతున్ని బిజెపి నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, పల్లపు రవి రాజేష్ ఠాగూర్ కైలాస కొట్టి గణేష్ మోతే స్వామి మోడేం రాజు బూరుగుపల్లి రామ్ ఠాగూర్ రాకేష్ అప్పల రవీందర్ కృష్ణ దేవా షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణికులపై తేనెటీగల దాడి...

**- నలుగురికి గాయాలు...**

కబురు న్యూస్,శంకరపట్నం మార్చి 14


రహదారి ప్రయాణికులపై తేనెటీగలు దాడి చేసిన ఘటనలు నలుగురికి గాయాలు అయినట్లు ప్రత్యక్ష సాక్షులు 108 వాహన సిబ్బంది శుక్రవారం తెలిపారు. 108 వాహన సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, తాడికల్ గ్రామానికి చెందిన దుబ్బాక నరసయ్య అతని భార్య రజిత, కుమార్తె సమ్మెట శ్రీజ, అల్లుడు సమ్మెట మహేందర్ లు కలిసి తిమ్మాపూర్ మండలం నల్లగొండలో జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు ద్విచక్ర వాహనాలపై వెళుతుండగా మార్గమధ్యంలోని మానకొండూర్ మండల్ గట్టు దిద్దనపల్లి శివారులో కెనాల్ సమీపంలో ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న నరసయ్య కుటుంబ సభ్యులకు నలుగురికి గాయాలు కాగా 108 వాహనానికి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, వాహన పైలట్ నర్రా సదన్ రెడ్డి చేరుకుని ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైంది కాదు

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

కబురు న్యూస్, గోదావరిఖని మార్చి 14:


శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ, నిరాధార ఆరోపణలతో మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణమని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతులు, వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసిన జగదీశ్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం అంటే ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నమే అన్నారు. జగదీశిరెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని స్పీకర్ పట్ల జగదీశెడ్డి అగౌరవంగా మాట్లాడలేదని అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయ న్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# మల్లాపూర్ లో ఘనంగా హెూలీ సంబరాలు



కబురు న్యూస్, తిమ్మాపూర్ మార్చి 14
తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో శుక్రవారం హెూలీ ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ అంటేనే చిన్నారులు ఎనలేని ఆనందపడతారు.అలాంటి హెూలీ పండుగ రోజు చిన్న పెద్ద లేకుండా గ్రామాలో రంగులు వేసుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మోదుగ పువ్వు తో తయారుచేసిన రంగులను ఒకరికి ఒకరు చల్లుకుంటూ ఆనందంగా హెూలీ జరుపుకున్నారు. స్పీకర్ బాక్స్ దగ్గర నృత్యాలు చేసుకుంటూ హెూలీ పండుగను అందరూ ఆనందంగా సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామగిరి మండలంలో హెూలీ వేడుకలు

కబురు న్యూస్, రామగిరి, మార్చి14.


శుక్రవారం రోజు రామగిరి మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలను జరుపుకున్న కాంగ్రెస్ మండల నాయకులు.ఈ హెూలీ పండుగ ఎంతో ఉన్నతమైన పండుగగా సంవత్సరం పాటు గుర్తుండేలా సంబరాలు జరుపుకుంటారు.పిల్లలు పెద్దలు,యువతి,యువకులు,అనే తేడా లేకుండా ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని ఉత్సాహంగా సాంప్రదాయ పద్ధతులతో హెూలీ పండుగను జరుపుకుంటారు.ఈ పండుగ ప్రజలను ఒకటిగా చేస్తుంది వారి మధ్య స్నేహాన్ని,ప్రేమను పెంపొందిస్తుంది.రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,డివిజన్ యూత్ అధ్యక్షులు బార్ల శ్రీనివాస్,తాజా మాజీ ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి,యూత్ అధ్యక్షులు అవినాష్ గౌడ్,టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్ , ఎస్సీ సెల్అధ్యక్షులు కండె పోశం,బంకు మల్లేష్ గౌడ్,భూమయ్య,గాజుల శ్రీనివాస్,రామగిరి మండల యూత్ ఉపాధ్యక్షుడు గోడిశేల సంతోష్,ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షుడు కన్నూరి శ్రీకాంత్,కన్నూరి వంశీ తదితరులు హెూలీ సంబరాలలో పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఎటిఎంలోకి దూసుకెళ్లిన కారు

**- ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో తప్పిన ప్రమాదం**

కబురు న్యూస్, రామగిరి మార్చ్14.


రామగిరి మండలం సెంటనరి కాలనీ స్టేట్ బ్యాంకు ఏటీఎంలోకి శుక్రవారం కారు దూసుకెళ్లింది. సెంటనరీ కాలనీ ఎన్.సి క్వాటర్స్ కు చెందిన సింగరేణి అధికారి రవీందర్ కారు స్టేట్ బ్యాంకు ఎటిఎంలోకి దూసుకుపోవడంతో ఏటీఎం యొక్క గద్దెకు ఢీకొని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో త్రుటిలో పెద్ద ప్రమాదం నుండి రవీందర్ బయటపడ్డాడు.108 సమాచారం అందించడంతో సిబ్బంది రవీందర్ ను సింగరేణి డిస్పెన్సర్ కు చికిత్స నిమిత్తం తరలించారు.హెూలీ పండుగ సందర్భంగా బ్యాంకు సెలవు దినం కాగా అక్కడ జనాలు ఎవరు లేకపోవడంతో ఏలాంటి ప్రమాదం జరగలేదు.

# కార్మిక క్షేత్రాలలో ఘనంగా హెూలీ సంబరాలు



కబురు న్యూస్, రామగిరి మార్చ్ 14.


రామగిరి మండల కేంద్రంలోని సెంటనరికాలనిలో గాల కార్మిక క్షేత్రాలలో శుక్రవారం హెూలీ సంబురాలు అనందోత్సాహలతో జరుపుకున్నారు.పిల్లలు,పెద్దలు,యువతి,యువకులు,కార్మిక కుంటుబాలు ఒకరికి ఒకరు రంగులు చల్లుకొని ఉత్సాహంగా పండుగను నిర్వహించుకున్నారు.చాల వరకు సహజ సిద్ధమైన రంగులకే ప్రాధాన్యం ఇచ్చారు. ఒకరికి ఒకరు కాలనీవసులు పరస్పరం హెూలీ శుభాక్షాంలు తెలుపుకొని హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

# బొగ్గు బాయిల మీద హెూలీ వేడుకలు.



కబురు న్యూస్, రామగిరి మార్చి14.
పెద్దపల్లి జిల్లా లోని పలు బొగ్గు బాయిల మీద హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎనిమిదవ కాలనీ,సెంటినరీ కాలనీతో పాటు ఓపెన్ కాస్ట్ వన్,ఓపెన్ కాస్ట్ టు మరియు అడ్డాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ వద్ద అధికారులతో పాటు వివిధ యూనియన్ల నాయకులు హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు.కార్మికులు అధికారులు కలిసి ఈ రంగుల హెూలీ పండుగలో పాల్గొన్నారు. ఒకరికొకరు రంగులు పూసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.రామగుండం సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ 3 ఓసిపి వన్ సైట్ ఆఫీసులో హెూలీ వేడుకలు జరుపుకున్న ఐఎన్టీయూసీ నాయకులు ఆర్ జి 3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి సెంట్రల్ కమిటీ నాయకుడు గడ్డం తిరుపతి యాదవ్, ఫిట్ సెక్రెటరీ గునిగంటి వెంకటస్వామి, ఎక్స్క్యూటివ్ నెంబర్ వినయ్, సేఫ్టీ కమిటీ మెంబర్ ప్రవీణ్ రెడ్డి మరియు ఐఎన్టీయూసీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపెల్లి జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు

కబురు న్యూస్, రామగిరి మార్చ్14.


రంగుల పండగ హెూలీ స్నేహం,ఐక్యత, ఆనందానికి ప్రతీక.మీ జీవితంలోని ప్రతి క్షణం హెూలీ పండగలా రంగుల సమ్మేళనంగా మారాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను అని ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులతో కలిసి ఈ రంగుల పండగను ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ,అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శంకరపట్నంలో హెూలీ సంబరాలు...

కబురు న్యూస్, శంకరపట్నం మార్చి 14


హెూలీ పండుగను పురస్కరించుకొని మండలంలో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు హెూలీ సందర్భంగా ఒకరికి ఒకరు రంగులు కులుముకొని హెూలీ పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు యువత, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాయుత ప్రిపరేషన్ తో పది లో మంచి మార్కులు మీ సొంతం

కబురు న్యూస్, ఖమ్మం మార్చి 14

పది సంవత్సరాల పాటు విద్యభ్యాసం అనంతరం మొదటిసారి బోర్డ్ ఎగ్జామ్స్ రాయబోయే విద్యార్థులలో భయం,ఆందోళన,ఒత్తిడి పరిపాటియే.కావున విద్యార్థుల్లో ప్రేరణ నింపి,ఆత్మవిశ్వాసాన్ని పెంచి,వారిలోని భయాన్ని, ఆందోళనలను తొలగించి, ఒత్తిడిని అధిగమించేలా చేసి,ముందుగా నిర్ణయించుకున్న ప్రణాళిక ప్రకారం చదువు సజావుగా సాగుటకు సమాయత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.విద్యార్థులు ముందస్తుగా నిర్ధారించుకొని నిర్దేశించుకున్న లక్ష్యాలను,నిర్ధారిత ప్రణాళిక ప్రకారం చదివితే పదిలో మంచి మార్కులు పదిలంగా సొంతం చేసుకోవచ్చు.



**నిర్దిష్ట ప్రణాళిక రూపకల్పన - అమలు**

ఎక్కడికి వెళుతున్నామో,ఎలా వెళుతున్నామో,ఎందుకు వెళు తున్నామో తెలియకుండా చేసే ప్రయాణం ఎన్ని రోడ్లు తిప్పిన గమ్యాన్ని చేర్చలేదో,ఒక నిర్దిష్ట లక్ష్యం గాని,నిర్ధారిత ప్రణాళిక గాని లేని చదువు సైతం,పదిలో పది మంచి మార్కులు సాధించాలనుకునే విద్యార్థులకు అందని ద్రాక్ష లాగే మిగిలిపోతుంది.ప్రాపర్ ప్లాన్ అండ్ ప్రాపర్ ప్రిపరేషన్ మేక్స్ ఫ్రూట్ ఫుల్ ఎవ్రీథింగ్ అన్న చందంగా...

విద్యార్థులు అకాడమిక్ ఇయర్ ఆరంభంలోనే నిర్దిష్ట ప్రణాళికను తయారు చేసుకోవాలి.కాటిన్యత ఆధారంగా సమయాన్ని వివిధ సబ్జెక్టుల మధ్య విభజించుకోవాలి. సులభంగా అర్థమయ్యే సబ్జెక్ట్ ప్రిపరేషన్ కు తక్కువ సమయాన్ని,కాటిణ్యత ఉన్న సబ్జెక్ట్ ప్రిపరేషన్ కు ఎక్కువ సమయాన్ని ప్రణాళికలో పొందుపరచుకోవాలి.పాఠశాల అనంతరం సాయంత్రం ఇంటి వద్ద సులభ అంశాలను, తెల్లవారుజామున కఠిన పాఠ్యాంశాలను చదవడం లాబదాయకం.

**రీడింగ్ విత్ అండర్ స్టాండ్డింగ్**

పాఠ్యాంశాలను అర్థంతో సంబంధం లేకుండా బట్టి విధానంలో చదవడం వల్ల కొద్ది రోజులకే మర్చిపోవడమే కాకుండా, ఎక్కువసార్లు చదవాల్సి రావడంతో సమయం ఎక్కువ తీసుకుంటుంది.చదివే క్రమంలో అర్థవంతంగా, అవగాహన చేసుకుంటూ చదివినట్లయితే లాంగ్ పీరియడ్ గుర్తుండడంతో పాటు సమయం ఆదా అవుతుంది.పాఠ్య పుస్తకం చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను అండర్లైన్ చేయాలి.రెండవ పర్యాయం చదివే టప్పుడు అండర్లైన్ చేసిన ముఖ్య విషయాలనే మళ్లీ చదవడం ద్వారా సమయం వృధా కాకుండా ఉంటుంది.సౌ బార్ బక్నా - ఏక్ బార్ సిక్నా అన్న చందంగా చదివే క్రమంలో సంక్లిష్ట విషయాలను, పదాలను,ఫార్ములాలను నోట్ బుక్ లో ఒకటికి రెండు పర్యాయాలు రాస్తూ ప్రాక్టీస్ చేయాలి.చదివిన అంశాలపై వచ్చిన సందేహాలను రోజువారిగా ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలి.అర్థవంతమైన సమాచారానికకై స్టడీ మెటీరియల్స్ రెఫర్ చేయాలి.నిర్దిష్ట పాఠ్యాంశం నుండి గత బోర్డ్ ఎగ్జామ్స్ లో ఇచ్చిన ప్రశ్న సరళిని అవగాహన చేసుకుని, వ్యూహాత్మకంగా ప్రిపరేషన్ అవ్వాలి.

**రీ రీడింగ్ (మరలా చదవడం)**

మొదటిసారి చదివిన పాఠ్యాంశాలు మూడు వారాల పాటు,అదే పాఠ్యాంశం రెండవ సారి చదివితే మూడు నెలల వరకు,మూడవ సారి చదివితే సంవత్సరాంతం ఆపైన గుర్తుంటాయని సైకాలజీ చెబుతుంది.కావున మొదటి సారి చదివిన పాఠ్యాంశాలను నెలరోజుల వ్యవధిలో రెండవ పర్యాయం,మూడు నెలల వ్యవధిలో మూడవ పర్యాయం చదవాలి. చివరగా ఎగ్జామ్స్ కి వెళ్లేముందు మరొక పర్యాయం చదివితే సరిపోతుంది.

**రిమెంబర్ (గుర్తుంచుకోవడం)**

అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యాంశాలను ఒకే మూస విధానంలో గుర్తుంచుకోవడం కష్టం. అందువల్ల ఒక్కో సబ్జెక్టుకు సంబంధించిన పాఠ్యాంశాలను ఒక్కో తగు రూపంలో అనగా పటాలు - ఫార్ములా రూపంలో, చిత్రాలు - చార్ట్ ల రూపంలో,కథలు - కోడ్ ల రూపంలో,గ్రాఫ్ - ఫ్లాష్ కార్డ్స్ వంటి వివిధ రూపాలలో గుర్తుంచుకోవాలి.తద్వారా మెదడులో గుర్తుంచుకున్న పటం,చిత్రం,గ్రాఫ్ లను మనసులో లేదా కళ్ళముందు సాక్షాత్కరింప చేసుకోవడం ద్వారా నిర్దిష్ట ప్రశ్నకు సంబంధించిన సమాధానాన్ని సులభంగా పూరించవచ్చు.

**(రివ్యూ ) (పునఃశ్చరణ)**

చదివిన పాఠ్యాంశంలోని కొన్ని అంశాలను మర్చిపోవడం సహజం.అలా మర్చిపోయిన పదాలు,వాక్యాలను, ఫార్ములాలను,చిత్రాలను గీయడం,పటాలలో గుర్తించడం పదేపదే ప్రాక్టీస్ చేయడం ద్వారా జవాబులను సంగ్రహణాత్మకంగా అర్థవంతంగా పూరించవచ్చు.మధ్యలో పదాలు లేదా వాక్యాలు రాయడం మర్చిపోతే జవాబు యొక్క పూర్తి అర్థం మారిపోయే ప్రమాదముంది.తద్వారా తక్కువ స్కోరు అవార్డు చేయబడి మార్కులు తగ్గే వీలుంది.

**రిసైట్ (పునరావృతం)**

మెదడులో ముద్రితమైన గతంలో చదివిన పాఠ్యాంశాలను తిరిగి గుర్తుకు తెచ్చుకునే ప్రక్రియనే రికాల్.దీనివల్ల నిర్దిష్ట పాఠ్యాంశాలపై మెదడులో ఇదివరకే ముద్రితమైన విషయ జ్ఞానం బలమైన పునర్నిర్మాణం జరిగి శాశ్వతంగా గుర్తుండిపోతుంది. అందువల్ల విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన అంశాలను,ఉదయం మరియు సాయంత్రం ఇంటి వద్ద చదివిన అంశాలను రాత్రి నిద్రించే ముందు మరియు ఉదయం లేవగానే మనసులోనే నెమరు వేసుకోవాలి.తద్వారా త్వరితగతిన మరో మారు అధ్యయనం జరిగి విషయజ్ఞానం మనసులో ముద్రించబడి సుదీర్ఘకాలం గుర్తుంటుంది.

**లెజిబుల్ రైటింగ్**

ఆన్సర్ షీట్ లో జవాబులను గుండ్రని స్పష్టమైన చేతిరాతతో పదాల మధ్య సమ పొందికతో,అక్షరాలను పెద్ద సైజులో రాయాలి.జవాబు రెండు లేదా మూడు పేజీలు రాయాల్సి వస్తే సాధ్యమైననన్నీ పేరాగ్రాఫ్ లుగా విభజించుకోవాలి. జవాబులలో నిర్దిష్టమైన హెడ్డింగ్స్,సబ్ హెడ్డింగ్స్ ని బోల్డ్ లెటర్స్ లో రాయాలి.ముఖ్యమైన పదజాలం కింద అండర్లైన్ చేయాలి.

**స్ట్రెస్ మేనేజ్మెంట్**

పది విద్యార్థులకు బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున పాఠశాలలో వరుస క్లాసులతో,ఇంటి వద్ద ఉదయం సాయంత్రం స్టడీస్ తో ఒత్తిడి కి గురవడం సహజం.ఇంట్లో యోగ,ధ్యానం లేదా తేలికపాటి వ్యాయామాలు చేయాలి.స్టడీస్ ఎక్కువ సమయం కొనసాగితే మధ్య మధ్యలో క్రమం తప్పక విరామాలు తీసుకోవాలి.రాత్రి తగినంత నిద్ర పోవాలి.స్టడీ సమయంలో ఎనర్జీ బర్నింగ్ ఎక్కువగా ఉంటుంది. కావున ఆరోగ్యకరమైన భోజనంతోపాటు,స్టడీ విరామ సమయంలో తగిన మోతాదులో మంచినీరు మరియు స్నాక్స్ తీసుకోవాలి.

**ఎక్స్ట్రా స్టడీ మేక్స్ ఎక్స్ట్రాడినరీ**

ఎక్స్ట్రా మరియు ఎక్స్ట్రాడినరీ మధ్యలో మధ్య తేడా ఎక్స్ట్రా మాత్రమే.ఎక్స్ట్రా స్టడీ చేస్తే ఎక్స్ట్రాడినరీ విద్యార్థిగా నిలుస్తాడనడంలో అతిశయోక్తి లేదు.పాఠశాల పని రోజులలో అందరూ చదవడం సహజమే.కానీ నెలలో వచ్చే సెలవులు మరియు పండుగ సెలవులను ఎవరైతే సద్వినియోగం చేసుకుంటారో వారే ఎక్స్ట్రాడినరీ మంచి మార్కులు సాధిస్తారనడంలో సందేహం లేదు.పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ రాయబోతున్న విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్.

**జి. లివిన్ స్టన్**
**పి జి టీ సోషల్ స్టడీ స్**
**ఎం జె పి రఘునాథపాలెం..**

# శ్రీ అంకమ్మ తల్లి తిరుణాల సందర్భంగా రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా జరుగుతున్నాయి







కబురు న్యూస్,చింతకాని మార్చి 14

ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోమట్ల గూడెంగ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి జాతర సందర్భంగా 12వ తారీకు నుండి 15 తారీకు వరకు జరిగే కార్యక్రమంలో 14వ తారీఖు నాడు రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ఘనంగా ప్రారంభమైనవి. ఈ కబడ్డీ ప్రారంభోత్సవమునకు జిల్లా నుంచి కృష్ణ ఫర్ పి ఈ టి, సుధాకర్ పిఈటి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, అంతేకాక గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి, మద్ది రావమ్మ తల్లి, మహాలక్ష్మమ్మ తల్లి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా గ్రామంలో ట్రాక్టర్ మీద బయలుదేరినాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ పెద్దలైన వారు పాల్గొనడం జరిగింది. 15వ తారీఖు నాడు ఆఖరు రోజు కావున రెండు జిల్లాల స్థాయి కబడ్డీ ఫైనల్స్ ఘనంగా జరుగును. ఊరంతా కలిసి బోనాలు అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది అంతేగాక డాన్స్ బేబీ డాన్స్ జిల్లాస్థాయి పోటీలు కూడా రాత్రి 7 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో భక్తులు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నారు.



మన వెలుగు ప్రతినిధి ముదిగొండ:
ముదిగొండ సెంటర్లో హెూలీ వేడుకల్లో పాల్గొన్న ముదిగొండ యువత

# రేపు మధిర లో మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

కబురు న్యూస్,మధిర మార్చి 14




రేపు అనగా ది: 15.03.2025 శనివారం నాడు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు గారి పుట్టిన రోజు సందర్భంగా మధిర లో పార్టీ పట్టణ మరియు రూరల్ కమిటీల అద్వర్యం లో జన్మదిన వేడుకలు నిర్వహించబడును.

ఉదయం 7:00 గంటలకి వినాయకుడి గుడి మరియు పలు దేవాలయాల్లో పూజ కార్యక్రమం.

ఉదయం 10:00 గంటలకి పార్టీ కార్యాలయం లో కేక్ కటింగ్

ఉదయం 11:00 గంటలకి ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్లు పంపిణీ

మధ్యాహ్నం 12:00 గంటలకి మెయిన్ రోడ్ నందు ఉన్న వినాయకుడి గుడి వద్ద అన్నదానం ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనగలరు.ఇట్లు,బీ.ఆర్.యస్ పార్టీ మధిర పట్టణ మరియు రూరల్ కమిటీలు

# లైఫ్ ను అంతం చేస్తున్న లిఫ్ట్

**- ఖమ్మంలో రియల్ ఎస్టేట్ భవంతి లిఫ్టులో జర్నలిస్టులకు తృటిలో తప్పిన ప్రమాదం...**
**-వినియోగదారుల వద్దనుంచి కోట్ల ధనాన్ని అర్జిస్తూ...సౌకర్యాలు లేని భవంతులలో కార్యాలయాల ఏర్పాటుతో ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న రియల్ ఎస్టేట్ సంస్థ...**
**-అద్దెల వసూళ్లకు సై.. సౌకర్యాల ఏర్పాటుకు నై..?**
**-అర్ధగంట పాటు లిఫ్ట్ ఇరుక్కున్న ఇద్దరు జర్నలిస్టులు..**

కబురు న్యూస్, ఖమ్మం మార్చి 14

**- జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులకు సమాచారం అందించిన జర్నలిస్టులు..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లిఫ్టుల ప్రమాదాలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి.. భువన యజమానుల నిర్లక్ష్యం సౌకర్యాల లేమితో ప్రమాదాలు తరచు సంభవిస్తున్నాయి.. ఇటీవల హైదరాబాద్లో ఒక బాలుడు లిఫ్ట్ డోర్ లో ఇరుక్కొని తనువు చాలించాడు.. శుక్రవారం ఖమ్మం జిల్లాలో కేంద్రంలోని జయ విలాసిని డెవలపర్స్ రియల్ ఎస్టేట్ కు చెందిన బహుళ అంతస్తు లిఫ్టు కు జనరేటర్ లేకపోవడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో లిఫ్ట్ లో వెళ్లిన ఇద్దరు జర్నలిస్టులు 45 నిమిషాలపాటు నరక యాతన అనుభవించారు..కరెంటు పోవడంతో అంధకారంలో ఉక్కపోతలో ఉక్కిరిబిక్కిరై, ఊపిరి ఆడక ఇక్కట్లకు గురి అయ్యారు.. తమ వద్ద ఉన్న సెల్ ఫోన్లతో తోటి జర్నలిస్టులకు టీ డబ్ల్యూ జేఎఫ్ నేతలకు సమాచారం అందించడంతో లిఫ్ట్ లో ఇరుకున్న ఇద్దరు జర్నలిస్టులను విద్యుత్ శాఖ ఎస్ ఈ. కు ఫోన్ చేసి వారిని లిఫ్టు ప్రమాదం నుంచి కాపాడారు. ఆ ఇద్దరు జర్నలిస్టులకు లిఫ్టు ప్రమాదం తృటిలో తప్పింది... హెూలీ పర్వదినోత్సవం సెలవు రోజు అని గమనంలో. లేనీ ఇద్దరు జర్నలిస్టులు బిసీఎన్ , శ్రీనివాస్, నేటి వార్త జర్నలిస్టు బిక్షంలు శుక్రవారం మధ్యాహ్నం 1:40 నిమిషాలకు ఖమ్మం నగరంలోని బై పాస్ రోడ్ లో గల నూతన బస్టాండు ఎదుట గల జయ విలాసిని డెవలపర్స్ రియల్ ఎస్టేట్ భవనంలోకి వెళ్లేందుకు లిఫ్ట్ లోకి వెళ్లారు. 2 వ అంతస్తుకు వెళ్ళగానే కరెంటు పోవడంతో లిఫ్ట్ సుమారు 45 నిమిషాల పాటు స్తంభించింది..లిఫ్టులో ఇరుక్కున్న జర్నలిస్టులు తక్షణమే జర్నలిస్టు జానీ పాషాకి సమాచారం అందించగా.. సమాచారం తెలుసుకున్న జానీపాషా ఫెడరేషన్ నాయకులకు తెలియపరచి విద్యుత్ శాఖ %ాజు, ాణ% లకు విషయాన్ని తెలియ పరిచారు. లిఫ్టులో ఇరుక్కున్న వారు 45 నిమిషాల వరకు ఊపిరి ఆడక పోవడంతో ఆక్సిజన్ కోసం వారు లిఫ్ట్ డోర్ ను బలవంతంగా అర అంగుళం మేరకు గ్యాప్ వచ్చే విధంగా ఏర్పాటు చేసుకొని సన్నటి ధార ద్వారా వస్తున్న ఆక్సిజన్తో ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్ట్ బిసీఎన్ శ్రీనివాస్ టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో ఆ భవనం వద్దకు పోలీసులు చేరుకున్నారు.. ఈలోపు విద్యుత్తు బంద్ చేసి తిరిగి వేయడంతో లిఫ్ట్ లో ఇరుక్కున్న ఇద్దరు జర్నలిస్టులు సురక్షితంగా బయటపడ్డారు.. ఒక గంట సమయం గడిచిన తర్వాత రియల్ ఎస్టేట్ అధినేత రాంబాబు జర్నలిస్ట్ జానీపాషాకి కాల్ బ్యాక్ చేయడంతో జరిగిన విషయాన్ని జర్నలిస్ట్ జానీ పాషా తెలియపరిచారు.. లిఫ్టు లో విద్యుత్తు సరఫరా నిలిచి నపుడు ప్రమాదాలు జరిగే అంశంలో భాగంగా జనరేటర్ ఏర్పాటు చేసుకోవచ్చు కదా అని జర్నలిస్టు జానీపాషా సూచన చేయగా.. స్పందించిన రియల్ ఎస్టేట్ అధినేత భవనం తమది కాదని, ఆ భవనంలో ఇద్దరు పార్ట్నర్స్ ఓనర్స్ గా ఉన్నారని జనరేటర్ అంశంపై పలుమార్లు భవనం యజమానులకు తెలుపగా వారిపై ఒకరిపై మరొకరు చెప్పుకుంటూ ఇద్దరు పార్టనర్స్ నేటి వరకు జనరేటర్ పెట్టించలేదని రియల్ ఎస్టేట్ అధినేత రాంబాబు మీడియాకు వివరించారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లిఫ్టు ప్రమాదాలు అధిక మవుతున్న నేపథ్యంలో బహుళ అంతస్తుల లో వద్ద లిఫ్ట్ టేకర్ , ఒక వాచ్మెన్ జనరేటర్ ఏర్పాటు చేసుకోవడంలో బహుళ అంతస్తుల యజమానులు నిర్లక్ష్య%శీ%గా వ్యవహరించి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు...

# పాము కాటు కు గురి అయిన రైతు.....

కబురు న్యూస్, చింతకాని మార్చి 14



మండల కేంద్రము చింతకాని లో దరిపల్లి వెంకటేశ్వర్లు (45) అనే రైతు వరీ పొలం లో ఎరువులు చల్లుతుండగా పాము కాటుకు గురి అయ్యాడు , అతనికి మెరుగైన వైద్య సేవల నిమిత్తం చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు 108 ఫోన్ చెయ్యగా ,ఎమర్జెన్సీ సిబ్బంది ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్పీకర్ ను అవమానించిన ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు**



కబురు న్యూస్, చేగుంట మార్చ్ 14
నిండు అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానిస్తూ మాట్లాడిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని ఏథిక్స్ కమిటీ ద్వారా వెంటనే రద్దు చేయాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆయన ప్రకటన విడుదల చేశారు. శాసనసభ స్పీకర్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఉద్దేశ్యపూర్వకంగానే జగదీశ్వర్ రెడ్డి తన స్థాయిని మర్చిపోయి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీ ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ దళితుడిని సీ ఏం చేస్తానని చేయలేదన్నారు. దళితులకు డబల్ బెడ్ రూమ్, దళిత బంధు, మూడు ఎకరాల భూమి అంటూ ఎన్నో ప్రలోభాలు పెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసిందన్నారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి దళిత ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను సస్పెండ్ చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. దళితులను పథకాల పేరుతో నిండా ముంచిన బీ ఆర్ ఎస్ కు ప్రజలే 2023 ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక దళితుడిని అసెంబ్లీలో స్పీకర్ ను చేస్తే బీ ఆర్ ఎస్ కు మింగుడుపడటం లేదన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో ప్రభుత్వం ప్రజల ఆదరణను పొందుతుంటే బీ ఆర్ ఎస్ నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవలే రూ. 6 వేల కోట్లతో పలు కార్పొరేషన్ల స్కీం లు ప్రకటించి ఎస్సీ, ఎస్టీ, బీ సీ నిరుద్యోగ యువతకు అండగా నిలవడం బీ ఆర్ ఎస్ కు నచ్చడం లేదన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికైన స్పీకర్ పట్ల సభ గౌరవ మర్యాదలు కాపాడకుండా అనుచితంగా మాట్లాడిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే తన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని బేషరత్ గా క్షమాపణలు చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఆయన శాసన సభ సభ్యత్వం రద్దు చేసేవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, మండల ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్

# పరిగిలో ఘనంగా హెూలీ సంబరాలు






కబురు న్యూస్,పరిగి మార్చి 14
పరిగి పట్టణంలో హెూలీ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం, గ్రీన్ మార్చంట్ అసోసియేషన్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో ఉత్సాహంగా వివిధ రకాల రంగులు చల్లుతూ నృత్యాలు చేస్తూ హెూలీ జరుపుకున్నారు. పరిగి పట్టణ ప్రజలు ఆడ మగ తేడా లేకుండా తమ వీధులలో రంగులను చల్లుకుంటూ సంతోషంగా అంగరంగ వైభవంగా హెూలీ పండగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో గ్రీన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రెటరీ వేణుగోపాల్, కోశాధికారి నాగరాజ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, కోశాధికారి మల్లేశ్ గుప్తా, బిజెపి జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా,ఆర్ఎస్ఎస్ సభ్యులు వీరేశం, వెంకట్రాములు, ప్రభాకర్ గుప్తా,వీరేషం,రాజు గుప్తా, మోహన్, వెంకటేష్, విజయ్ కుమార్,రాజు, ప్రదీప్,నర్సింలు, లింగం, ఈశ్వరప్ప , రవికుమార్, ఆంజనేయులు,బాదం శ్రీనివాస్, ఆకారం అశోక్,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# పండగ పూట ఇంటిల్లాదులకు కన్నీళ్లు

**రైల్వే బ్రిడ్జి పైనుండి పడి యువకుడు మృతి**





కబురు న్యూస్, చేగుంట మార్చ్ 14
మృతుడు పులబోయిన శేఖర్, తండ్రి: కీర్తిశేషులు రాములు, వయస్సు: 26 సంవత్సరములు, కులము: ముదిరాజ్, వృత్తి: వ్యవసాయము, గ్రామం: చేగుంట గారు నిన్న తేదీ 13.3.2025 నాడు సాయంత్రం అందాజ 5 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళినాడు తిరిగి ఇంటికి రాలేదు తదుపరి ఈరోజు తేదీ 14.03.2025 నాడు ఉదయం అందాజ 07:30 గంటల సమయంలో మృతుని యొక్క శవము వడియారం గ్రామ శివారులోని రైల్వే అండర్ బ్రిడ్జి కింద గాయాలతో పడి ఉన్నది, మృతుడు ప్రమాదవశాత్తు బ్రిడ్జిపై నుండి కింది పడడం వలన తలకు ముఖానికి ఇతర చోట్ల గాయాలు అయి మరణించినట్లు పైకి కనబడుచున్నది, మృతుని యొక్క అన్న అయిన పులబోయిన రవికుమార్ యొక్క దరఖాస్తు ప్రకారం శ్రీ జి చైతన్య కుమార్ రెడ్డి ఎస్ఐపి చేగుంట గారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# పరిగి నుండి షాద్ నగర్ వెళ్లే ఆర్టీసీ బస్సు బోల్తా పలువురికి గాయాలు









**డ్రైవర్ అజాగ్రత్త వల్లే బస్సు బోల్తా పడింది అంటున్న పలువురు ప్యాసింజర్లు**
**బస్సులో అధిక ప్యాసింజర్ ఉండడంతోనే బస్సు బ్యాలెన్స్ ఆపుకోక బోల్తా**
**పలువురు మహిళలకు తలకు చేతులకు గాయాలు**
**గాయాలైన వారిలో కొందరి పరిస్థితి విషమం**

కబురు న్యూస్, పరిగి మార్చి 14
పరిగి నుండి షాధ్ నగర్ వైపు వెళ్తున్న టీఎస్ 34 టి ఏ 68 68 నెంబర్ గల ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి సయ్యద్ మల్కాపూర్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలం కి చేరుకున్న పోలీసులు. 15 మంది వరకు ప్యాసింజర్లకు స్వల్ప గాయాలయ్యాయని వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా పంపించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఆర్టీసీ బస్సు బోల్తా పడి గంట గడిచిన ఘటన స్థలానికి చేరుకొని ఆర్టీసీ డిపో డిఎం అని పలువురు ఆరోపిస్తున్నారు. బస్సులో అధిక మంది ప్యాసింజర్లను ఎక్కించుకోవడం ద్వారా బస్సు రోడ్డు సైడ్ కు అధిక బ్యాలెన్స్ కావడంతో అదుపు తప్పిందని ప్యాసింజర్లు పలువురు ఆరోపిస్తున్నారు .బస్సులో వంద మందికి పైగా ప్యాసింజర్లు బస్సు కెపాసిటీ 54 మంది అప్పటికే 90 మంది వరకు ప్యాసింజర్లకు టికెట్ ఇచ్చినానని కండక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఇటీవల పరిగి షాధ్ నగర్ వైపు బిటి రోడ్డును నూతనంగా వేసిన తర్వాత రోడ్డుకు ఇరుపక్కల మట్టిని పోసి రూలర్ తో చదును చేయక వదిలేయడంతోనే బస్సు టైర్లు అదుపుతప్పి పడిపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు.

## కాటన్ మిల్లు దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీ

కబురు న్యూస్, పరిగి మార్చి 14



పరిగి మండలం రంగంపల్లి వైపు నుండి గురువారం పరిగి నడుచుకుంటూ వస్తుండగా కాటన్ మిల్లు దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం వలన చనిపోవడం జరిగింది అని మృతదేహం పరిగి ప్రభుత్వ ఆసుపత్రి నందు కలదు. ఎవరైనా గుర్తుపట్టిన యెడల పరిగి పోలీస్ వారిని సంప్రదించగలరు అని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. ఇతన్ని ఎవరైనా గుర్తుపట్టిన యెడల మా ఫోన్ నెంబర్ కి తెలుపగలరు సెల్ 87 126 700 41.

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

కబురు న్యూస్, డెస్క్ మార్చి14:
ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. శుక్రవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తితిదే అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అమరావతిలో శ్రీనివాస కల్యాణం పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని మంత్రి రవీంద్ర తెలిపారు.

# హెూలీ పండుగ సంబరాలు



కబురు న్యూస్,బోయిన్ పల్లి, మార్చ్ 14
చిన్న, పెద్ద తేడా లేకుండా హెూలీ వేడుకలు..బోయిన్ పల్లి, చెక్ పోస్ట్ లోని కె. పి. మిలీనియం గార్డెన్ లో పోగొట్టే ఫ్యామిలీ, ఆధ్వర్యంలో పోగొట్టే మాస్టర్ అక్షద్ అభిషేక్, (ఆర్గనైజర్) వారి ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రజలంతా వేడుకల్లో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి మరికొందరు ప్రముఖులు, ఆశిష్( జాయింట్ సెక్రటరీ), సాగర్ (సోషల్ సర్వీస్ పర్మిషన్ డిపార్ట్మెంట్), రష్మీ( మెన్ డెసిషన్ మేకర్) మ్యూజిక్, స్టేజ్, ఓస్టింగ్, హరిత, జయశ్రీ, అభిజిత్,( టికెట్ బుకింగ్ సపోర్టింగ్ టీం,) (ఫుడ్ స్టాల్స్) విజయలక్ష్మి మరికొందరు ప్రముఖులు హాజరయ్యారు,
ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. యువతి యువకులు రంగులతో తడిసి ముద్దయ్యారు. ముఖ్యంగా చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. చిన్నారులు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెూలీ పండుగ సంబరాలు




కబురు న్యూస్,మల్కాజ్గిరి మార్చ్ 14
చిన్న, పెద్ద తేడా లేకుండా హెూలీ వేడుకలు..మల్కాజ్గిరి డివిజన్ లోని శ్రీకృష్ణ పొడక్షన్ వారి ఆధ్వర్యంలో సంపత్ కుమార్ (ఆర్గనైజర్),రవితేజ్, మహేష్, సాయినాథ్, సాయి, హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రజలంతా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మరికొందరు ప్రముఖులు హాజరయ్యారు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. యువతి యువకులు రంగులతో తడిసి ముద్దయ్యారు. ముఖ్యంగా చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. చిన్నారులు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెూలీ పండుగ సంబరాలు



కబురు న్యూస్,బోయిన్ పల్లి మార్చ్ 14
చిన్న, పెద్ద తేడా లేకుండా హెూలీ వేడుకలు..బోయిన్ పల్లి చెక్ పోస్ట్, లో భాంట్యా గార్డెన్ లో "హెూలీ సంచ్ మిలన్ సమారా" రామ్ సింగ్ చౌహన్ వారి ఆధ్వర్యంలోహెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రజలంతా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మరికొందరు ప్రముఖులురమేష్ ప్రజాపాట్, మంగీలాల్ ప్రజాపాట్, శ్యామ్ చౌదరి, రాజు రామ్ దేవసి,హాజరయ్యారు,ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. యువతి యువకులు రంగులతో తడిసి ముద్దయ్యారు. ముఖ్యంగా చిన్నారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. చిన్నారులు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాక్ మసీదులో పేలుడు

కబురు న్యూస్, డెస్క్ మార్చి14:

**పలువురికి గాయాలు**

బలోచిస్థాన్‌లో బీఎల్‌ఏ ఉగ్రవాదులు రైలు హైజాక్ చేసి పదుల సంఖ్యలో ప్రయాణికులను ఊచకోత కోసిన ఘటన ఇంకా సద్దుమణగక ముందే పాకిస్థాన్‌లో రంజాన్ పండుగ వేళ మరో దుశ్చర్య చోటుచేసుకుంది. ఖైబర్ ఫఖ్తూంక్వా ప్రావిన్స్‌లోని సౌత్ వజరిస్థాన్ మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా మధ్యాహ్నంపేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడులో చిన్నపిల్లలతో సహా నలుగురు గాయపడ్డారు. రాజకీయ పార్టీ జమాయిత్ ఉలేమా ఇస్లామ్ నేత అబ్దుల్లా నదీమ్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ పేలుడుకు అగంతకులు పాల్పడినట్టు అధికారులు చెబుతున్నారు. పేలుడు ఘటనలో అబ్దుల్లా నదీప్ తీవ్రంగా గాయపడటంతో అతన్ని, ఇతర క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. కాగా, ఈ ఘటనకు తామే బాధ్యులమని ఇంతవరకూ ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు. గత నెలలో నౌషెరా జిల్లాలోని దారుల్ ఉలూమ్ హఖ్కాని సెమినరీ జరుగుతుండగా ఆత్మహుతి దాడి జరిగింది. ఈ దాడిలో జేయూఐ-ఎస్ నేత మౌలానా హమిదుల్ హఖ్ హుఖ్కాని సహా ఆరుగురు మరణించగా, 15 మంది గాయపడ్డారు. దీనికి ముందు 2023 జనవరి 30న పెషావర్ పోలీస్ లైన్స్ ఏరియాలో జరిగిన బాంబు పేలుడులో 59 మంది మృతి చెందగా, 157 మంది గాయపడ్డారు.

# 'నా పేరు మీదే రికార్డ్స్ ఉంటాయ్'..

## మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన గౌరవం

**కబురు సినిమా మార్చి14:** టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవికి హౌస్ ఆఫ్ కామన్స్ - యూకే పార్లమెంట్ లో గౌరవ సత్కారం జరగనుంది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యూకేకు చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవి ని సన్మానించనున్నారు. మార్చి 19న జరిగే ఈ కార్యక్రమానికి సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ, సినిమా మరియు ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు.బ్రిడ్జ్ ఇండియా సంస్థ అనేది యు.కె లో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు..వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంతుంది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ లైఫ్



టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డును తొలిసారిగా అందజేస్తోంది. దీనిని చిరంజీవి అందుకోనుండటం మరో విశేషం. ఇది మెగాస్టార్ కీర్తి కీరిటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. యు.కె కు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీవి ని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వటం అనేది ప్రత్యేకమైన సందర్భం. 2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ ను చిరంజీవి అందుకున్నారు. అలాగే గత ఏడాది డ్యాన్సర్ గా గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో స్థాం సంపాదించుకున్నారు. ఇక ఎ.ఎన్.ఆర్ శత జయంతి సందర్భంగా, అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2024లో చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎ.ఎన్.ఆర్ జాతీయ అవార్డును ప్రదానం చేసింది.

**అలనాటి హీరోయిన్లతో మెగాస్టార్ చిరంజీవి..**

నా నిజ జీవితాన్ని, నా సినీ జీవితాన్ని పంచుకుని నాకు విజయం అందించిన నా హీరోయిన్స్ అందరికీ, యావన్మంది మహిళలకు చేతులు ఎత్తి నమస్కరిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.




# హరి హర వీరమల్లు విడుదల వాయిదా..

## పవన్ తప్పుకోవడంతో ఆ రెండు సినిమాలకు లైన్ క్లియర్

**కబురు సినిమా మార్చి14:** పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' నుంచి కొత్త అప్డేట్ వచ్చింది. ఈ మూవీ మరోసారి వాయిదా పడింది. లేటెస్ట్ గా (మార్చి 14న) హరిహర వీరమల్లు కొత్త రిలీజ్ డేట్ ప్రకటించారు మేకర్స్.మొదట మార్చి 28న విడుదల అవుతుందని ప్రకటించిన మేకర్స్, ఇప్పుడు మే 9న వస్తుందంటూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో గుర్రంపై సవారీ చేస్తున్న పవన్ కల్యాణ్ చాలా ఫ్యూరియస్‌గా కనిపించాడు. పవన్ కల్యాణ్ వెనుక గుర్రాలపై హీరోయిన్ నిధి అగర్వాల్, ఇతర నటులు నాజర్, సుబ్బరాజు, కబీర్ సింగ్, సునీల్ ఉన్నారు.“యుద్ధం సిద్ధమైంది, న్యాయం మరియు ధర్మం కోసం చేసే పోరాటం ఆపలేనిది! హరిహరవీరమల్లు అత్యున్నత వేగంతో వీరమల్లు యుద్ధానికి దిగుతున్నాడు. ఈసారి వేటను ఏదీ మార్చదు. మే 9, 2025న తెరలపైకి శౌర్య గాథను గుండెకు హత్తుకుంటారు” అంటూ మేకర్స్ నోట్ ద్వారా వెల్లడించారు.పవన్ కల్యాణ్ కెరీర్లో బిగ్గెస్ట్ పీరియాడికల్ యాక్షన్ మూవీగా హరిహర వీరమల్లు రానుంది. దర్శకుడు జ్యోతికృష్ణ రూపొందిస్తున్న ఈ చిత్రంలో చారిత్రాత్మక యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ నటిస్తున్నాడు. సునీల్, నోరా ఫతేహి ఇతర పాత్రల్లో కనిపించనున్నారు.ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సినిమా విడుదల చేయనున్నారు.

**ఆ 2 సినిమాలకు లైన్ క్లియర్:**

మార్చి 28న నితిన్ రాబిన్ హుడ్ మూవీతో వస్తున్నాడు. ఇక పవన్ కళ్యాణ్ మార్చి 28న రాడనే ఉద్దేశ్యంతోనే నితిన్ బరిలో దిగినట్లు టాక్. అలాగే నాగవంశీ తెరకెక్కించిన మ్యాడ్ స్క్వేర్ మూవీ కూడా మార్చి 28న వచ్చే అవకాశం కనిపిస్తోంది.

ఇటీవలే, నాగ వంశీ హరి హర వీరమల్లు రిలీజ్ వాయిదా పడితే వస్తాము అని చెప్పుకొచ్చాడు. ఇక వీరమల్లు తప్పుకోవడంతో నితిన్ మూవీకి, మ్యాడ్ స్క్వేర్ కి పెద్ద అవకాశం ఇచ్చినట్లు అయింది.



# కుంభకోణం చుట్టూ... భద్రకాళి

**కబురు సినిమా మార్చి14:** ఓ పెద్ద కుంభకోణం చుట్టూ సాగే కథతో 'భద్రకాళి' తెరకెక్కిందని చెబుతున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన కథానాయకుడిగా నటిస్తూ, నిర్మించిన చిత్రమిది. అరుణ్ ప్రభు దర్శకుడు. వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. గురువారం టీజర్‌ని విడుదల చేశారు. 'దారి చూపడానికి వచ్చిన స్వామి విత్తనమై మొలకెత్తాడు... పిల్లి కూడా ఒక రోజు పులి అవును... అబద్ధము, అహంకారము అంతమవును...' అంటూ మొదలయ్యే టీజర్‌లో విజయ్ ఆంటోనీ భిన్న కోణాల్లో సాగే పాత్రలో సందడి చేశారు. “విజయ్ ఆంటోనీ 25వ చిత్రమిది. ఆయన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిపోతుంద”ని సినీ వర్గాలు తెలిపాయి. విజయ్ ఆంటోనీ స్వయంగా సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రం వేసవిలో వచ్చే అవకాశం ఉంది.

# ప్రదీప్ తెలుగు చిత్రంలో.. ముగ్గురు నాయికలు!

**కబురు సినిమా మార్చి14:** 'లవ్‌టుడే', 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సినిమాలతో తమిళంతో పాటు తెలుగులోనూ గుర్తింపు తెచ్చుకున్నారు హీరో ప్రదీప్ రంగనాథన్. ప్రస్తుతం ఆయన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌లో తెలుగు, తమిళ భాషల్లో ఓ ద్విభాషా చిత్రం చేస్తున్నారు. కొత్త దర్శకుడు కీర్తీశ్వరన్ తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో ప్రదీప్‌కు జోడీగా ముగ్గురు నాయికలు సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఓ పాత్ర కోసం ఇప్పటికే మమితా బైజును ఖరారు చేయగా.. మిగిలిన రెండు నాయికా పాత్రల కోసం అను ఇమ్మాన్యుయేల్, ఐశ్వర్య శర్మను ఎంపిక చేసినట్లు సమాచారం. యువతరం మెచ్చే కొత్తదనం నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. ఇప్పటికే 30శాతం చిత్రీకరణ పూర్తయిందని.. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించనున్నారని వార్తలొస్తున్నాయి. దీనికి సాయి అభ్యాంకర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రదీప్‌కు తెలుగులో తొలి సినిమా కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొని ఉన్నాయి.

# 'పరదా'లో ప్రత్యేక అతిథి?

**కబురు సినిమా మార్చి14:** మరికొద్ది రోజుల్లో 'మా ఇంటి బంగారం'గా ప్రేక్షకుల్ని పలకరించడానికి సిద్ధమవుతుంది అగ్రతార సమంత. ప్రస్తుతం



ఓవైపు వెండితెరపై మెప్పిస్తూనే.. ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో తీరిక లేకుండా గడుపుతున్న ఈ భామ.. ఇప్పుడు అతిథి పాత్రలో సినీప్రియుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తుంది. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కిస్తున్న చిత్రం 'పరదా'. లేడీ ఓరియెంటెడ్‌గా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో సమంత ఓ ప్రత్యేక పాత్రలో తళుక్కున మెరవనున్నట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా ఉండనుందని.. మునుపెన్నడూ చూడని గెటప్పులో సమంత కనిపించనుందని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. సంగీత, దర్శనా రాజేంద్రన్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కేన్స్ వైపు అలియా అడుగులు

ఆకర్షించే అందం.. అద్భుతమైన నటనతో ఓవైపు తెరపై సందడి చేస్తూనే.. మరోవైపు పలు అంతర్జాతీయ వేడుకల్లోనూ మెరుస్తూ సినీప్రియుల దృష్టిని ఆకట్టుకుంటోంది బాలీవుడ్ తార అలియా భట్. ప్రస్తుతం 'ఆల్ఫా' సినిమాతో తీరిక లేకుండా గడుపుతున్న ఈ భామ.. త్వరలో కేన్స్ చిత్రోత్సవాల్లో సందడి చేయడానికి ముస్తాబవుతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అలియా.. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనడం గురించి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. “చలన చిత్ర రంగంలో ఎంతో ప్రతిష్మాత్మకంగా భావించే గొప్ప పండుగ ఇది. ఈ ఏడాది ఇందులో నేను భాగం కావడం కొంచెం భయంగానే ఉంది కానీ.. కేన్స్‌లో తొలి అడుగు వేయబోతున్నందుకు ఉత్సాహంగా ఉన్నాన”ని చెప్పుకొచ్చింది . ఈ కేన్స్ చిత్రోత్సవాలు మే 13నుంచి 24 వరకు జరగనున్నాయి.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com